జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం 6-6-2025 పేజీలు : 6

### కౌలు ధరలతో అయోమయం..

జిల్లాలో కాళేశ్వరం జలాలు, 24 గంటల కరెంట్, మిడ్ మానేరు, అనంతారం ప్రాజెక్టలతో పాటు చెరువుల్లోకి ఎత్తిపోతలతో నీళ్లు నింపడం, సమృద్ధిగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రస్తుత ఖరీఫ్‌లో 2లక్షల 43వేల 773ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తున్నారు. జిల్లాలోని ప్రాంతాలను బట్టి కూడా కౌలు ధరలు, ఒప్పందాలు మారుతున్నాయి. పత్తి ఒకే పంట వస్తుండడంతో ఒకే రేటు ఉండగా వరి, ఇతర పంటలకు సంబంధించి ఖరీఫ్, యాసంగి పంటకు కలిపి కూడా ఒప్పందాలు చేసుకుంటున్నారు. ఎకరానికి నీటి వసతి తక్కువగా ఉంటే రూ.10వేల నుంచి రూ.12వేల వరకు, సమృద్ధిగా నీటి వసతి ఉంటే రూ.15 నుంచి రూ.18 వేల వరకు కౌలు ధర నడుస్తోంది. జిల్లాలో 255 గ్రామపంచాయతీలు, 171 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. 5 లక్షల ఎకరాల వరకు సాగు భూములు ఉన్నా, సీజన్‌ను బట్టి 2 లక్షల పైచిలుకు ఎకరాల్లోనే సాగు జరుగుతుంది. జిల్లాలో ఒక ఎకరంలోపు సాగు భూములు ఉన్నవారు 79,354 మంది ఉన్నారు. వీరు తోటి రైతుల వద్ద మరో 2 నుంచి 5 ఎకరాల వరకు కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నారు. వీరితో పాటు మరో 15 వేల మంది ఎలాంటి భూములు లేకపోవడంతో కౌలు భూములపైనే ఆధారపడుతున్నారు. కౌలు రైతులకు గత ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రోత్సాహం అందలేదు. గతంలో జిల్లా వ్యాప్తంగా రుణ అర్హత కార్డులు ఇచ్చారు. ప్రస్తుతం కార్డులు దూరమయ్యాయి. పట్టాదారులకు గత ప్రభుత్వం రైతు బంధు, ప్రస్తుత ప్రభుత్వం రైతు భరోసా పేరిట పెట్టుబడి సాయం అందిస్తున్న కౌలు ధరలు మాత్రం తగ్గడం లేదు.

# తీరని 'కౌలు' కష్టం



సిరిసిల్ల : సొంత భూములు లేని రైతులు వ్యవసాయం చేయడానికి కౌలుకు తీసుకొని పంటలు వేస్తున్నా యేటేటా పెరుగుతున్న కౌలు ధరలు కృంగదీస్తున్నాయి. పొద్దంతా ఎవుసంతోనే కష్టపడుతున్నా కౌలు రైతుల జీవనం అగమ్యగోచరంగానే కొనసాగుతోంది. భూతల్లిని నమ్ముకొని బతుకుతున్న కౌలు రైతులకు యేటా పెరుగుతున్న కౌలు ధరలకు తోడుగా పంటలకు తెచ్చిన అప్పుల వడ్డీ భారంగానే మారుతోంది. గత ప్రభుత్వం రైతుబంధు ప్రయోజనం కేవలం పట్టాదారులకు మాత్రమే కల్పించింది. బ్యాంక్ రుణాలు కూడా పట్టాదారులకే ఇచ్చే అవకాశం ఉండడంతో కౌలు రైతులు పెట్టుబడులకు వడ్డీ వ్యాపారులపైనే ఆధారపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని తీసుకవచ్చింది. రైతు భరోసాలో కౌలు రైతులకు సాయం అందిస్తామని క్షేత్ర స్థాయిలో సర్వే చేసినా కౌలు రైతులకు మాత్రం అందడంలేదు. కౌలు రైతులకు ఆత్మీయ భరోసా అగమ్యగోచరంగానే మారింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో దాదాపు 80 వేల మంది కౌలు రైతులు ఉన్నారు. ప్రతీసారి వానాకాలం సీజన్‌లో రెండు పంటలకు కలిపి కౌలు ధరలు నిర్ణయించుకుంటారు. కొన్నిచోట్ల సీజన్ల వారీగా కౌలు ధరలు ఉన్నాయి. ప్రతియేటా కౌలు ధరలు పెరుగుతుండడంతో ఆందోళన చెందుతున్నారు. కౌలు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పేరిట రైతులతో పాటు కౌలుదారులకు కూడా సాయం అందించడానికి హామీ ఇచ్చినా ఇంకా అమల్లోకి రాలేదు.

- నేరవేరని ఆత్మీయ భరోసా - పెరుగుతున్న కౌలు ధరలతో నలిగిపోతున్న రైతులు - పెట్టుబడులకు వడ్డీ వ్యాపారులే దిక్కు - జిల్లాలో 80 వేలకు పైగా కౌలు రైతులు



## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తాం

- అభివృద్ధి సంక్షేమ కోసం అనునిత్యం కృషి
- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు

6



## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

-పురుగు మందుల వినియోగం తగ్గించి నేలను కాపాడుకోవాలి
-ప్లాస్టిక్ వినియోగిస్తే మనకు తీవ్ర అనారోగ్యం
- పంట వ్యర్థాలను కాల్చకుండా భూమిలోనే కలియదున్నాలి
- కలెక్టర్ పమేలా సత్పతి

4

# పెరకపల్లెలో ఘనంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

**పెద్ద ఎత్తున హాజరైన భక్తులకు మహా అన్న ప్రసాదం ఏర్పాటు**

**పోచమ్మ ఆలయం నిర్మాణంతోపాటు విగ్రహ ప్రతిష్టతో గ్రామస్తుల్లో సంతోషం**

**సైదాపూర్ జూన్ 05 (ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం పెరకపల్లి గ్రామంలో గురువారం పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని గ్రామస్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి అర్చకులు పాలకుర్తి సుబ్రహ్మణ్య శర్మ ఉదయం నుండి ఆలయం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున హాజరైన భక్తులకు మధ్య పోచమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో పోచమ్మ తల్లి ఆలయం నిర్మించి విగ్రహ ప్రతిష్ట చేయడంతో గ్రామస్తుల్లో సంతోషం నెలకొంది. అనంతరం పెద్ద ఎత్తున హాజరైన భక్తులకు మహాఅన్నప్రసాదకార్యక్రమాన్నిఏర్పాటుచేశారు. ఈకార్యక్రమంలో పోతరాజుశ్రీనివాస్,ముత్యాలమల్లేష్‌యాదవ్,ప్రముఖడాక్టర్‌పోతం



రాజుశ్రీనివాస్,పోతరాజుసుధాకర్,లచ్చయ్య,పోతరాజుఎర్రకర్ణాకర్, మల్లేశం,వేణు,వేణుగోపాల్,శ్రీనివాస్,లచ్చయ్య,కరుణాకర్,కనకయ్య,జక్కోజ్ కుమార్,నాగభూషణం,కానుగంటి బిక్షపతి,లక్కర్సు బుచ్చయ్య, కుమారస్వామి,పాపయ్య,రామ్మూర్తి,సుదర్శన చారి, తిప్పనిపోతరాజు,సదాశివదేవయ్య,కరుణాకర్,రమేష్,అనిల్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముందస్తు పంటలతో ప్రకృతి వైపరీత్యాలనుండి విముక్తికి అవకాశం

**- వికసిత కృషి సంకల్పం అభియాన్ లో రైతు రక్షణకు ముందస్తు సూచనలు**

**- ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించిన రామగిరి ఖిల్లా కేవికే శాస్త్రవేత్తలు**

**రామగిరి, జూన్ 05 (ప్రజాజ్యోతి) :** మండలంలోని కల్వచర్ల, బేగంపేట, సుందిళ్ల గ్రామాలలో గురువారం వికసిత కృషి సంకల్ప అభియాన్ మరియు ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని మంథని డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అంజని, మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ నిర్వహించే రైతులకు కీలక సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు వరి పంటను పది రోజుల ముందుగానే వేసుకోవాలని, తద్వారా ఏప్రిల్-మే నెలల్లో వచ్చే వడగళ్ల వానల ప్రభావం నుంచి పంటను కాపాడుకోవచ్చని తెలియజేశారు. కల్వచర్ల గ్రామంలో



నిర్వహించిన సమావేశంలో ప్రకృతి వ్యవసాయాన్ని అమలుచేస్తే ఆరోగ్యకరమైన ఆహారం, భూ సారాన్ని కాపాడుకునే అవకాశాలు ఉన్నాయని వివరించారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యభరితమైన నేల అందించేందుకు ఇదొక చక్కటి మార్గమని అన్నారు. వరి, ఆయిల్ పామ్, పత్తి పంటల్లో వచ్చే సమస్యలపై శాస్త్రవేత్తలు వివరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, కెవికె రామగిరి శాస్త్రవేత్తలు శ్రీనివాస్, కిరణ్, వెంకన్న, వ్యవసాయ విస్తరణ అధికారులు అరవింద్, నవీన్, మౌనిక, పలువురు రైతులు పాల్గొన్నారు.

# బలిజ రాజరెడ్డి కుమారుడి పెళ్లి వేడుకలో పాల్గొన్న డాక్టర్ పేట భాస్కర్

**కోరుట్ల జూన్ 05 ప్రజాజ్యోతి ప్రతినిధి:** నేటి ఉదయం దిన పత్రిక ఎడిటర్ బలిజ రాజరెడ్డి-పద్మల కుమారుడి పెళ్లి వేడుకలు కోరుట్ల మండలం సంగెం లక్ష్మీ శ్రీ గార్డెన్ లో అంగరంగవైభవంగా జరగగా నూతన వధూవరులు శివప్రసాద్-సౌజన్యలను తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఆశీర్వదించి శుభాకాంక్షలు



తెలిపారు. ఈ వేడుకలో జేఏసీ రాష్ట్ర సలహాదారు అడ్లగట్ల గంగాధర్( అబాకాస్), కోరుట్ల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ యతి రాజం నర్సయ్య నాయకులు అల్లం రాజామౌళి, మధు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల మున్సిపాలిటీకి ఉత్తమ పర్యావరణ పని తీరు అవార్డు

**కోరుట్ల జూన్ 05 ప్రజాజ్యోతి ప్రతినిధి:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కోరుట్ల మున్సిపాలిటీకి తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఉత్తమ పర్యావరణ పని తీరు అవార్డు లభించింది. హైదరాబాద్ లో గురువారం తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీమతి కొండా సురేఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ గుగ్లావత్ రవి చేతుల మీదుగా మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ లు అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ కోరుట్ల పట్టణ పరిధిలో ఇంటింట చెత్త సేకరణ, వెహికల్ ట్రాకింగ్ సిస్టం, తడి చెత్తతో ఎరువు తయారీ, డిఆర్సీసీ సెంటర్ ద్వారా చెత్తను తడి, పొడి చెత్తగా



వేరు చేస్తూ పర్యావరణానికి హాని కలుగకుండా ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చుటకు మున్సిపల్ ఆటోల ద్వారా సేకరించిన చెత్తను వివిధ రకాలుగా వేరుచేసి రీసైక్లింగ్ కొరకు పంపడం జరుగుతున్నదని తెలిపారు. ఇందుకు గాను తెలంగాణ ప్రభుత్వ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో సర్వే నిర్వహించి కోరుట్ల మున్సిపాలిటీని ఉత్తమ పర్యావరణ పని తీరు అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. అవార్డు రావడానికి సహకరించిన అధికారులు, పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# బేగంపేట శుభాకార్యాల్లో కాంగ్రెస్ నేతల హాజరు



**రామగిరి, జూన్ 05 (ప్రజాజ్యోతి) :** రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో గురువారం రెండు ప్రత్యేక వేడుకల్లో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొని ప్రజలతో మమేకమ య్యారు. బేగంపేట గ్రామానికి చెందిన గోవిందుల సాత్విక %-% రాజ్ కుమార్ వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించగా, అదే గ్రామానికి చెందిన యువ కాంగ్రెస్ నేత కందుకూరి శ్యామ్ జన్మదిన వేడుకలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎల్లె రామ్మూర్తి, సందెల కుమార్, తీగల సమ్మయ్య, బొజ్జ శ్రీనివాస్, శ్రీధర్ల రమేష్, గంధం రమేష్, కొత్తూరి మోహన్, రొడ్డకుమార్, రామినేని రవి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సిఐటియు సంఘం లో చేరిన భావన నిర్మాణ కార్మికులు



**కోరుట్ల జూన్ 05 ప్రజాజ్యోతి ప్రతినిధి:** కోరుట్ల పట్టణంలో 40 మంది భవన నిర్మాణ కార్మికులు సిఐటియు కార్మిక సంఘంలో చేరారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు వారికి కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో వంగూరు రాములు మాట్లాడుతూ అనివార్య కారణాలవల్ల, మే 20న జరగవలసిన దేశవ్యాప్త కార్మిక, ప్రజా సమ్మెను జూలై 9 కి వాయిదా వేయడం జరిగింది. మళ్లీ తిరిగి జూన్ మొదటి వారం నుండి దేశవ్యాప్త కార్మిక సమ్మె గురించి, బీజేపీ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల గురించి ముఖ్యంగా కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ, జరుగుతున్న ఈ దేశవ్యాప్త కార్మిక సమ్మె గురించి అన్ని రకాల కార్మికుల లోకి క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండ గట్టాలని, కార్మిక వర్గాన్ని చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శిపుప్పాల శ్రీకాంత్, జిల్లా నాయకులు తిరుపతి నాయక్,ఎం.ఎ.చౌదరి, శ్యామ్,వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతల పునః ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల జూన్ 05 ప్రజాజ్యోతి ప్రతినిధి:** కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో గురువారం గ్రామ దేవతల పునప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకులు జువ్వడి కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు జువ్వడి కృష్ణారావును ఘనంగా సన్మానించారు. కృష్ణారావు వెంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనార్ధన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి, ఆశిరెడ్డి రాజేశం, కృష్ణారెడ్డి, సత్తిరెడ్డి, దొమ్మటి నరేందర్, దొమ్మటి తిరుపతి, అక్షయ్, రాజశేఖర్, రాంమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

**-పురుగు మందుల వినియోగం తగ్గించి నేలను కాపాడుకోవాలి-ప్లాస్టిక్ వినియోగిస్తే మనకు తీవ్ర అనారోగ్యం**

**-పంట వ్యర్థాలను కాల్చకుండా భూమిలోనే కలియదున్నాలి**

**-కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ బ్యూరో, జూన్ 05, (ప్రజాజ్యోతి):** పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి కాపాడుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం మానకొండూర్ మండలం లలితాపూర్ పంచాయతీ కార్యాలయంలో పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. ప్లాస్టిక్ వినియోగం ఆరోగ్యానికి హానికరమని.. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగానికి దూరం ఉండాలని కోరారు. ఈ మేరకు అధికారులు గ్రామాల్లో నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పంట చేతికి వచ్చిన తర్వాత వ్యర్థాలను కాల్చకుండా భూమిలోనే కలియ దున్నాలన్నారు. పురుగుమందుల వినియోగం తగ్గించి నేలను కాపాడుకోవాలన్నారు. పచ్చని భూమి, స్వచ్ఛమైన గాలి, అందరికీ మంచినీరు పర్యావరణ పరిరక్షణ తోనే సాధ్యమన్నారు. ప్రకృతి రక్షణకు మొక్కలు నాటి ఆరోగ్యకరమైన సమాజాన్ని ఏర్పాటు చేసుకుందామని పిలుపునిచ్చారు.

**మాల్విన్నాంగ్ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలి**

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడారు. మొక్కలు నాటి పరిశుభ్రత పాటిస్తున్నందుకు మేఘాలయ రాష్ట్రంలోని మాల్విన్నాంగ్ గ్రామం ఆసియా ఖండంలోనే పరిశుభ్రమైన గ్రామంగా నిలిచిందన్నారు. మీరు కూడా ఆ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని.. పరిశుభ్రత పాటిస్తూ అభివృద్ధి చెందాలని సూచించారు. అనంతరం పర్యావరణ రక్షణ ప్రతిజ్ఞ చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో యునిసెఫ్ ప్రతినిధి కిషన్ స్వామి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సూపరిండెంట్ ఇంజనీర్ వెంకటయ్య జన్మదిన వేడుకలు



**కరీంనగర్ బ్యూరో, జూన్ 05, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని ఎల్ఎండి కాలనీలో ఇరిగేషన్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ సూపరిండెంట్ ఇంజనీర్ వెంకటయ్య జన్మదినం పురస్కరించుకొని గురువారం కార్యాలయ సిబ్బంది శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తన కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటడం జరిగిందని, అలాగే నేడు పర్యావరణ దినోత్సవంతో పాటు క్యాన్సర్ మహమ్మారి, నిత్యజీవితంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించడం గురించి సమీకరంగా వివరించడం జరిగిందని వెంకటయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గాయత్రి చంద్రకుమార్, కరుణ, సందీప్, సదాశివ, పరమేశ్వరి, పద్మ, భార్గవి, చంద్రయ్య, రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాగితం మీద పచ్చదనంనేల మీద చెత్తదనం

**- చెత్త ఎక్కువచిత్తశుద్ధి ఎక్కడ?**





**రామగిరి, జూన్ 5 (ప్రజాజ్యోతి) :** అధికారులు పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించామంటూ ప్రచారబాట పడుతుండగా, రామగిరి మండలంలో ప్రవహిస్తున్న చెత్త కుప్పల దృశ్యాలు మాత్రం భిన్న వాస్తవాన్ని నిగ్గు తేల్చుతున్నాయి. గురువారం "అమ్మ పేరు మీద మొక్క"లు నాటారు మండల అధికారులు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని డెంగ్యూ, మలేరియా నివారణకు అవగాహన కల్పించామంటున్నారు. కానీ ఎటు చూసినా గ్రామాల రహదారులు, స్కూళ్ళ పరిసరాలు, ఖాళీ స్థలాలు చెత్తకుప్పలతో నిండిపోయి ఉన్నాయి. దీనివల్ల శుభ్రత అనే మాట అర్థాన్ని కోల్పోతుంది. రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంనగర్ ప్రభుత్వ పాఠశాల ఎదురుగా కనిపిస్తున్న దుర్వినియోగ దృశ్యం ఈ అపశుభ్ర పరిస్థితికి నిదర్శనంగా నిలుస్తోంది. ప్లాస్టిక్ కవర్లు, వాడిన ప్లేట్లు, బాటిళ్లు, ఆహార మిగులు నిషేధితమైన ప్లాస్టిక్ వస్తువులతో నేల నిండిపోయింది. వర్షాకాలంలో ఇవే నిల్వనీళ్లుగా మారి దోమలకు నెలవుగా మారే ప్రమాదం స్పష్టంగా కనబడుతోంది. ప్రతి గ్రామంలో డ్రై డే పాటించాలి, ఆరోగ్య సిబ్బంది 30 ఇళ్లలో అవగాహన కల్పించాలి, ప్లాస్టిక్‌ను నిర్మూలించాలి అనే లక్ష్యాలన్నీ కాగితపైనే మిగిలిపోయినట్టుగా స్పష్టంగా తెలుస్తోంది. కార్యకలాపాల పేరుతో మొక్కలు నాటడం ఒక తాత్కాలిక ప్రదర్శన మాత్రమే అయ్యిందనీ, వాటి సంరక్షణ, శుభ్రతపై విధ్యంగా వ్యవహరించకపోతే అవి వ్యర్థమే అవుతాయన్నది ప్రజాభిప్రాయం. ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారే చెత్త ప్రక్షాళన, అపశుభ్రతలపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సింగిల్ విండో అధ్యక్షుని పుట్టినరోజు వేడుకలు




**కొనరావుపేట: జూన్.5(ప్రజా జ్యోతి):** కొలనూర్ సింగిల్ విండో అధ్యక్షులు రామ్ మోహన్ రావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఇందులో బిఆర్ఎస్ నాయకుల తో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఇందులో కొనరావుపేట పాక్స్ చైర్మన్ బండ నరసయ్య సీనియర్ నాయకులు రాఘవరెడ్డి మాజీ ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య గౌడ్ ఉన్నారు.

## విద్యార్థులూ కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకోవాలి

**ఫోన్ కు దూరంగా పుస్తకాలకు దగ్గర ఉండాలి**

**చదువు,క్రమశిక్షణతో జీవితంలో ఉన్నత స్థానాలకు..**

**కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ బ్యూరో,జూన్ 05, (ప్రజాజ్యోతి):** ఆధునిక కాలంలో కంప్యూటర్ వినియోగం అత్యవసరమైందని. విద్యార్థులు కంప్యూటర్ పై పట్టు పెంచుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్ లోని చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బేసిక్ కంప్యూటర్ స్కిల్స్, ఫోటోషాప్ పై నిర్వహించిన సమ్మర్ క్యాంప్ శిక్షణ తరగతులు ముగిశాయి. గురువారం శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఫోన్ కు దూరం ఉండి పుస్తకాలకు దగ్గర ఉండాలని విద్యార్థులకు సూచించారు. చదువు, క్రమశిక్షణను నమ్ముకుంటే ఉన్నత స్థానాలకు ఎదుగుతామని.. దీంతో సమాజంలో గౌరవం వస్తుందన్నారు. ప్రతిరోజు కంప్యూటర్ పై ప్రాక్టీస్ చేయాలన్నారు. హోంవర్క్ గా ఒక పేజీ టైప్ చేసి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తయారు చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. ఇది భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఇంటర్ విద్యార్థులకు కూడా కంప్యూటర్ పై శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా నియంత్రణ అధికారి అశోక్ రెడ్డి, ప్రాంతీయ శిక్షణ కేంద్రం మేనేజర్ వెంకట రాంబాబు, ప్రోగ్రాం ట్రైనర్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## గురు స్వామికి అండగా కాంగ్రెస్ పార్టీ నాయకులు



**జగిత్యాల, జూన్ 5, (ప్రజాజ్యోతి):** శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన కుందారపు పోషమల్లుకి హార్ట్ స్ట్రోక్ రావడం వలన తక్షణమే హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్లో జాయిన్ కావడం జరిగింది విషయం తెలిసిన వెంటనే హైదరాబాద్ హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి ఖర్చుల నిమిత్తం 10,000 వేల రూపాయలు అందించిన రామ్ చందర్ రెడ్డి హైకోర్టు న్యాయవాది, ఎస్ఆర్పి సేవాసమితి గ్రూప్ అడ్మిన్ రమేష్ రెడ్డి 5000 రూపాయలు అందించి వారికి ధైర్యం చెప్పడం జరిగింది అలాగే గ్రామ పూజారి సత్యనారాయణ 11 వేల రూపాయలు వీరి కుటుంబానికి ఇవ్వడం జరిగింది.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతున్న పేదవాడి సొంతింటికల

### రెండవ విడతలో మళ్ళీ అర్హులకు ఇందిరమ్మ ఇల్లు

**ఇల్లందకుంట, జూన్ 05( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేసి ముగ్గు పోశారు. గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ గ్రామ కాంగ్రెస్ కమిటీ నాయకులు, ఇందిరమ్మ సభ్యులు, లబ్దిదారులకు ప్రొసీడింగ్ కాపీ ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంతో, మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లబ్దిదారులకు దశాబ్ద కాలం తర్వాత తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వమే అందజేయడం సంతోషకరమని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఈ హుజురాబాద్ నియోజకవర్గానికి ఇవ్వలేదని ఏద్దేవా చేశారు. నేడు ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో అన్ని వర్గాలకు సంబంధించిన అర్హులైన ప్రతి ఒక్క లబ్దిదారునికి న్యాయం జరుగుతుందని, ఇతర పార్టీల నాయకులు చేసేటువంటి తప్పుడు ప్రచారాలను



ప్రజలు నమ్మవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి రెండో విడతలో న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.....ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు భోగం సాయిరాం, ఇల్లందకుంట దేవాలయ ధర్మకర్త కురిమిండ్ల చిరంజీవి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రెడ్డి సారంగం, భోగం చిరంజీవి, గ్రామ శాఖ కార్యదర్శి బొమ్మిడి సతీష్, సోషల్ మీడియా ఇంచార్జ్ గొట్ట శేఖర్ పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేయాలి

**జమ్మికుంట, జూన్05( ప్రజాజ్యోతి ):** వానాకాలం సీజన్ కు రైతు భరోసా నిధులను వెంటనే రైతుల ఖాతాలో జమచేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము అన్నారు. గురువారం ఇల్లందకుంట మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈ సంవత్సరం ముందస్తు వర్షాలు పడటంతో వానాకాలం పంటలు వేయడం ప్రారంభమైంది రైతులకు పెట్టుబడి కి డబ్బులు ఇప్పుడు అవసరం కాబట్టి తక్షణం రైతు భరోసాను రైతుల ఖాతాలో జమ చేయాలని రాము డిమాండ్ చేశారు. ఈ పథకాన్ని 2024 వానకాలం సీజన్ లో ఇవ్వలేదని అన్నారు. ఎకరంకు రూ. 7,500 ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం రూ.6000లకు తగ్గించిది అన్నారు. 2025 యాసంగి సీజన్ లో 53.4 లక్షల మందికి రూ.4.366ల కోట్లు 72 లక్షల ఎకరాలకు మాత్రమే చెల్లించారు. ఆ తర్వాత చెల్లింపులు చేయలేదని అన్నారు. 2025-26 సంవత్సరానికి వానకాలం సీజన్ ప్రారంభంమౌతున్నదని, ఈ వానకాలానికి 70 లక్షల మంది రైతులకు రూ.7,320 కోట్లు రైతు భరోసా కింద చెల్లించాలి. అప్పుడే రైతులు తమ పంటలకు విత్తనాలు, ఎరువులు, కొనుగోలు చేస్తారని అన్నారు.



## డీఈఈసెట్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో సత్తా చాటిన కాకతీయ స్కూల్ విద్యార్థిని ప్రశాంతి

### -అభినందించిన విద్యాభిమానులు

**జమ్మికుంట, జూన్05 ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ డీఈఈసెట్ ఫలితాలు గురువారం విడుదల కాగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెం కి చెందిన దేవా ప్రశాంతి రాష్ట్రస్థాయిలో 5వ ర్యాంకు సాధించి తన సత్తా చాటింది. దేవా ప్రకాశ్ - స్వప్న ల కూతురు ప్రశాంతి ఒకటో తరగతి నుండి 10వ తరగతి జమ్మికుంట పట్టణంలోని కాకతీయ పాఠశాలలో చదివింది.10వ తరగతి లో జీపీఏ 9.7 సాధించింది. ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూపు నందు లో 990 మార్కులు సాధించింది. తెలంగాణ డీఈఈసెట్ పరీక్షకు ఎలాంటి కోచింగ్ కి వెళ్లకుండా తానే సొంతంగా చదివి హాజరై రాష్ట్రస్థాయిలో 5వ ర్యాంకు సాధించడం చాలా ఆనందంగా ఉందని ప్రశాంతి అన్నారు.. ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు చదివిన పాఠశాలలో అందించిన విద్య ద్వారానే ఎలాంటి కోచింగ్ కు వెళ్లకుండా ఈ ఫలితాలు సాధించానని తనకు విద్యాభ్యాసం చేసిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు..ఈ సందర్భంగా ప్రశాంతి ని విద్యా అభిమానులు ఉపాధ్యాయులు ప్రశాంతిని అభినందించారు..



## టీబి ముక్త్ భారత్ అభియాన్

**కొనరావుపేటబీజూన్.4(ప్రజాజ్యోతి):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోనరావుపేట లో టీబీ ముక్త్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా క్షయ అనుమానితులు, టీబీ పేషెంట్ లతో కలిసి ఉండేవాళ్ళు ,ధూమపానం,మరియు ,రెండు వారాలకు మించి దగ్గు , జ్వరం, తేమడలో రక్తం రావడం,బలహీనంగా ఉండడం ,గ్రంధుల లో వాపు లు రావడం 60 ఏళ్లు పైబడిన వారు,మధుమేహం,క్యాన్సర్,హెచ్ఐవి మరియు దార్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారు ,వీరందరికీ టీబీ సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని డా:వేణుమాధవ్ మండల వైద్యాధికారి తెలియజేశారు 20,తేమడ శాంపిల్ లను సిరిసిల్ల ల్యాబ్ కి పంపించడం జరిగిందని ఎక్రే కొరకు 26 మందిని అలర్టెంట్ చేసిన వాహనాల ద్వారా వారిని ప్రభుత్వ మెడికల్ కళాశాలకు పంపించడం జరిగిందనీ ,ఇందులో వ్యాధి నిర్ధారణ అయిన వారికి 6 నెలలు పూర్తి ఉచితంగా మందులు అందించి పర్యవేక్షణ చేయడం జరుగుతుందని వీరికి పౌష్టికాహారం పోషణ కొరకు ప్రభుత్వం నెలకు వెయ్యి రూపాయల చొప్పున ఆరు నెలలు వారి ఖాతాలో జమచేయడం జరుగుతుందని టీబీ ముక్త్ భారత్ దిశగా ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి,సూపర్ వైజర్లు, రషీద్, మెర్సీ,సువర్ణ టీబీ హెచ్.వి సంతోష్ కుమార్, ఏఎన్ఎం సరిత,ఆశాలు, పాల్గొన్నారు.





## భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి సదస్సులు

### సదస్సును సద్వినియోగం చేసుకొని సమస్యను పరిష్కరించుకోండి

### ఇల్లందకుంట తహాశీల్దార్ రాణి

**ఇల్లందకుంట,జూన్05 (ప్రజాజ్యోతి ):** భూ సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని ఇల్లందకుంట తహాశీల్దార్ రాణి అన్నారు. మండలం లోని ప్రతి రెవెన్యూ గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని అన్నారు. గురువారం బూజునూర్ గ్రామం నందు ఏర్పాటుచేసిన భూభారతి రెవెన్యూ సదస్సుకు గ్రామ ప్రజల నుండి 118 దరఖాస్తులు వచ్చాయని వాటిని తక్షణమే పరిశీలించి వారి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు.



సాధ్యమైనంతవరకు మండల తహాశీల్దార్ కార్యాలయ పరిధిలో పరిష్కరించే సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని ఇక్కడ పరిష్కారం కాని సమస్యలను ఆర్డీఓ కలెక్టర్ కార్యాలయాలకు పంపించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. సమస్య ఏదైనా పరిష్కరించడానికి మా రెవెన్యూ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని మీ సమస్యను మా దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చూపుతామని తెలిపారు.

## రెవెన్యూ సదస్సులు వినియోగించుకోవాలి



**కొనరావుపేట:జూన్.5(ప్రజాజ్యోతి):** ఎంతోకాలంగా పేరుకుపోయిన భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తు%శీ%ది మండలంలోని ధర్మారం గ్రామంలో అర్జీలను స్వీకరించినట్లు తహసిల్దర్ వరలక్ష్మీ తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భూ సమస్యలతో ఇ బ్బందులు పడుతున్న రైతులు రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు అర్జీలు పెట్టుకున్న రైతుల కు భూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

## ఆడబిడ్డ వివాహానికి 10000 వేలు అందజేసిన మాజీ ఎంపీటీసీ గూడెం జనార్దన్ రెడ్డితో పాటు పలువురు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 5:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ గ్రామానికి చెందిన నరెడ్ల అంజలి సాయి కిరణ్ వివాహా నీ పెళ్లికూతురు తల్లి చిన్నతనంలోనే చని పోయింది తండ్రి ఉన్నాడు దీనితో మేనమామలు పులి రమేష్ ప్రశాంతులు వివాహం చేస్తున్నారు వివాహం చేస్తున్న మేనమామలను మాజీ ఎంపీటీసీ గూడెం జనార్దన్ రెడ్డి తో పాటు గ్రామస్తులు అభినందించారు ఆర్థిక సహాయంగా గూడెం జనార్దన్ రెడ్డి తో పాటు ఖడ్గం శ్రీనివాస్ బూర్ల శ్రీనివాస్ కీర్తి రాజు నరెడ్ల రాకేష్ బుర్రా రాకేష్ పటేల్ ఆర్థిక సహాయంగా



పదివేల రూపాయలను అందజేశారు ఆర్థిక సహాయం అందజేసిన వీరిని గ్రామస్తుల అభినందించారు.

## ఆధ్యాత్మిక కుటుంబం వారి ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవం




జగిత్యాల, జూన్ 05 ,ప్రజాజ్యోతి:ప్రతి సంవత్సరం జూన్ 05 వ తారీకు న పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ దినోత్సవంను పురస్కరించుకుని ఆధ్యాత్మిక కుటుంబం వారి ఆధ్వర్యంలో స్థానిక పుల్లూరి నారాయణ దాసు ఆశ్రమంలో కార్యక్రమంను నిర్వహించారు.నేడు పర్యావరణ దినోత్సవం గురించి ఆధ్యాత్మిక సభ్యుడు సుర శ్రీనివాస్ మాట్లాడుతూ మన కరువుకి అతివృష్టి అనావృష్టి వరదలూ సునామీలు వడగాల్పులు ఇవన్నీ పర్యావరణంలో మార్పు వల్లే అని అన్నారు.భూమ్మీద అన్నింటికంటే స్వార్థపరుడు మానవుడే! మిగతా జంతువులకి కడుపు నిండితే చాలు! అని అనుకుంటాయి.కానీ మనిషి స్వార్థానికి అంతు లేదు! అంతా నాకే కావాలంటాడు! ప్రకృతి తోటి మనుషులు సర్వ నాశనమైనా బే ఫికర్! మనుషులు పెరిగారు చెట్లుతరిగిపోయాయి ,రోజు రోజుకీ ప్లాస్టిక్ జీవితం గడుపుతున్నాం కాన్సర్లు మనమే కావాలని తెచ్చుకుంటున్నాం.అవును అంటారా కాదంటారా?రోడ్డు దాటాలంటే కష్టం చాలా వేల కొద్దీ వెహికిల్స్ పెరిగిపోయాయి.కాలుష్యం ఎక్కువ అయినది కానీ చీకటిని తిడుతూ కూర్చుంటే సరిపోదుచిరు దివ్వెను వెలిగించాలిఅదీ మనమే చేయాలి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాంకాన్సర్ కి నో చెపుదాం.చెట్లు నాటుందాం మానవాళికి మేలు చేద్దాంమన పిల్లలూ మనవలు మనవరాళ్ల కి కూడా పవిత్రమైన ప్రకృతిని అందజేద్దాంఆలోచన కావాలి అవగాహన పెరగాలిఆచరణకు తేవాలి అవకాశాన్ని వినియోగించాలి మాటలు అందరం చెప్పగలం చేతలు మాత్రం కొందరికే సాధ్యంఆకొందరిలో మనముందాం చేయి చేయి కలుపుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాంఅని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక కుటుంభం సభ్యుడు నూనె కుమార్ మాట్లాడుతూమన పిల్లల కంటిలో నలక పడితే గిల గిల్లాడతాం వారి కాళ్ళో ముల్లు గుచ్చుకుంటే మన గుండేలో గునపం దిగినట్లు అల్లాడిపోతాం అలాంటిది మన పిల్లలు రేపు ఏటేటా పెరిగిపోతున్న ఈ ఎండల్లో వడదెబ్బ తగిలి దాహంతో అలమటిస్తే కనీసం తెప్పరిల్లెందుకు కాస్తంత నీడలేకపోతే మనం లేకున్నా మన ఆత్మనైనా ఎంతక్షోభిస్తుంది బిడ్డా నీకోసం అన్నీ చేసాను కానీ కనీసం నాలుగు మొక్కలు పెంచలేకపోయానురా అని నువ్వు తిరిగాడేంత దూరమైన అని విల విల్లాడమా.అట్లాంటిది మనం బ్రతికే వుండి వారి బ్రతుకు దుర్భరం అవుతున్న వేళ మనం అణునిత్యం ఎందుకు ఇంత తప్పు చేసాను ఒక్కరోజులోనో ఒక్క ఏడాదిలోనో పెంచుకోలేం కధ మొక్కలు కనీసం ఓ పది సంవత్సరాలు వీళ్ళకోసం కష్టించి ఆహ్లాద వాతవరణం ఎందుకు కల్పించ లేకపోయాను అని నిత్యనరకాన్ని బిడ్డల కష్టాన్ని చూసి భరించాల్సిన పరిస్థితి రావచ్చు.అందుకే అలాంటి పరిస్థితి మనలో ఎవ్వరికి రాకుండా మన బిడ్డలకోసం ఆస్తులు అంతస్తులతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించి బాధ్యతగల తల్లిదండ్రులుగా నిలుద్దాం ప్రతి తల్లిదండ్రులు బాధ్యత గా మీరు కూడా మీ బిడ్డల్ని అమితంగా ప్రేమిస్తే వారి భవిషత్కై ఈ రోజే మొక్కలు వేయడం ప్రారంభించండి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక కుటుంభం సభ్యులు తదితరులు పాలుగొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**- బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**వరంగల్ సిటీ, జూన్5 (ప్రజాజ్యోతి):**
పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బల్దియా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో స్వయం సహాయక మహిళా బృందాలకు (ఎస్ హెచ్ జీ) మొక్కలు నాటడంపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని కమిషనర్ ప్రారంభించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. ఎస్ హెచ్ జీ బృందాలు ఇట్టి శిక్షణను సమర్థవంతం గా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో హెచ్ వో లు రమేష్, లక్ష్మారెడ్డి, హార్టికల్చర్ అసిస్టెంట్ అనూహ, సి ఓ లు శ్రీలత, సుజాత, మెప్మా ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సులలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల జూన్ 05 ప్రజాజ్యోతి ప్రతినిధి:**
కోరుట్ల మండలంలోని వెంకటాపూర్, గుమ్లాపూర్ గ్రామాలలో గురువారం నిర్వహించిన భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సులలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు రెవెన్యూ అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టాన్ని వినియోగించుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం ధరణి పేరుతో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గత శాసనసభ ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, దీనిని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టిబాబు, శంకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం



వెంకటేశం గౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యులు కారుకూరి నర్సయ్య, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఏకీన్పూర్ గ్రామంలో మొక్కలు నాటిన బిజెపి నాయకులు

**కోరుట్ల జూన్ 05 ప్రజాజ్యోతి ప్రతినిధి:**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కోరుట్ల పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని ఏకీన్పూర్ గ్రామ హనుమాన్ దేవాలయ ఆవరణలో ప్రధాని నరేంద్ర మోడీ, ఇందూర్ ఎంపీ ధర్మపురి అరవింద్ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి ఆధ్వర్యంలో పర్యావరణ రక్షణలో భాగంగా "మా కే నామ్ పే ఏక్ పేడ్" కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ బిజెపి అధ్యక్షులు బింగి వెంకటేష్, జిల్లా కో కన్వీనర్ సుధవేణి మహేష్ మాట్లాడుతూ ప్రజలు, పార్టీ కార్యకర్తలు "మా కే నామ్ పే ఏక్ పేడ్" కార్యక్రమంలో పాల్గొని ప్రతి వార్డులో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అడవులను నాశనం చేస్తూ, ప్రభుత్వమే జెసిబిలతో చెట్లను కూల్చుతుందని అన్నారు. కానీ బీజేపీ నాయకులు, కార్యకర్తలు అమ్మ పేరు పైన ఒక మొక్క నాటి పెంచాలని, ప్రకృతిని కాపాడాలని సూచించారు. గ్రామానికి చెందిన ఒక నవ వధువు పర్యావరణ పరిరక్షణకు నేను సైతం అంటూ ఆమె ఒక మొక్క నాటి అక్కడ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్,



పర్యావరణ పరిరక్షణ జిల్లా కో కన్వీనర్ సుధవేణి మహేష్, పట్టణ కన్వీనర్ ఎర్ర రాజేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యల నవీన్ కుమార్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎలల నారాయణరెడ్డి, ఉరుమడ్ల చరణ్, ఓం ప్రకాష్, గిన్నెల శ్రీకాంత్, ఒబీసీ పట్టణ ప్రధాన కార్యదర్శి కచ్చు రమేష్, అజయ్, జాగిలం శంకర్, శనివారపు గంగరాజు, జాగిలం శేఖర్, లాండేరి అంజయ్య, శనిగరపు రాజేశం, జాగిలం వేణు, జాగిలం భూమయ్య, కచ్చు రమేష్, కచ్చు మల్లయ్య, ఎల్లా గంగారం, ఎల్లా నరసయ్య, శనిగరపు శివరాజం, తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తాం

**- అభివృద్ధి సంక్షేమ కోసం అనునిత్యం కృషి**

**- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**కోరుట్ల జూన్ 5 ప్రజాజ్యోతి ప్రతినిధి:**
కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ఆయా గ్రామాల ప్రముఖులతో కలిసి అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి బిఆర్ఎస్ చేయలేని పనిని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధిలోని అర్హులైన వారందరిని గుర్తించి ఇందిరమ్మ ప్రెసిడెంట్ పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పేద ప్రజలు కూడా సన్నబియ్యంతో కడుపునిండా ఉండాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తూ రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని గ్యారెంటీలను అందజేస్తూ అభివృద్ధి సంక్షేమ వైపు ముందుకు సాగుతుందన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు వచ్చిన హామీ మేరకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం వడ్లకు 500 రూపాయల బోనస్ ఇలా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందన్నారు. కోరుట్ల నియోజకవర్గం మొత్తంలో సుమారు 5000 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు.



ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని నిర్మాణం ఎలా జరుగుతుంటే అలా డబ్బులు మీ బ్యాంకు ఖాతాలో జమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఏలేటి శశిందర్ రెడ్డి, వివిధ గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వివిధ శాఖల మండద్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.